సూర్య
తెలుగు దినపత్రిక
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
బుధవారం | 7 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 8

## మేడారం ప్రధాన ద్వారం ముస్తాబు



2 లో







# పొలిటికల్ సర్వేలు...!

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో

ప్రధాన పార్టీల కసరత్తు

సెగ్మెంట్ల వారిగా ప్రభావితం చేసే

అంశాలపై వివరాల సేకరణ

ముక్కోణపు పోటీ నేపథ్యంలో సర్వేలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్: శాసన సభ ఎన్నికలు ముగియడం తో ప్రధాన పార్టీలు పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జోష్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎంపి ఎన్నికలలోనూ జోరు కొనసాగించాలని యోచిస్తోంది.అధికారాన్ని కోల్పోయి ప్రధాన ప్రతి పక్షంగా మారిన బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో నైనా సత్తా చాటాలన్న ఆరాటంలో ఉంది. ఇక అసెంబ్లీ ఎన్నికలలో గణనీయంగా పుంజుకున్న బీజేపి మోదీ హవాతోకాషాయ జెండా ఎగర వేయాలన్న లక్ష్యంతో సాగుతుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో మళ్లీ ప్రధాన పార్టీలు, మిగతా 2లో..

---

జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసే దాకా

## ప్రభుత్వంపై పోరాటం చేయాలి

జనగామ జిల్లాకు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

యుపిఎస్సి ఎగ్జామ్స్లో బహుజన వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం

బీసీ కుల గణన చేపట్టాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

బడ్జెట్ సమావేశాల్లో బీసీల అభివృద్ధికి 20 వేల కోట్లు కేటాయించాలి

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

2 లో



మారుమూల ప్రాంతాల అభివృద్ధే

# ప్రభుత్వం లక్ష్యం

ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట

పలిమేలలో యువతకు శిక్షణా కేంద్రం ఏర్పాటు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధరబాబు

మహాదేవపూర్./పలిమేల ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య: మారుమూల ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రజా ఆరోగ్యంకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వెస్తూ ముందుకు వెళ్లుతున్నామని రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసన సభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటి సరిగా



మహాదేవపూర్ ఉమ్మడి మండల పర్యటనకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు సోమవారంమహాదేవపూర్ మండలకేంద్రంలో మిగతా 2లో..

## మేడారం ప్రధాన ద్వారం ముస్తాబు



తాడువాయి ఫిబ్రవరి 6 మెజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో గల మేడారం సమ్మక్క సారలమ్మ ప్రధాన ద్వారానికి రంగు రంగుల తో ముస్తాబు చేస్తున్నారు. మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని ఈనెల 21 నుంచి 24 వరకు జరుగు మహా జాతర సందర్భంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల మేడారం అర్చి గేటుకు రంగురంగులతో సమ్మక్క సారలమ్మ దేవతల విగ్రహా లకు సాలహారాన్ని ముస్తాబు చేస్తున్నారు .ఈఏడాది అమ్మ వార్లు ను దర్శించుకునేందుకు లక్షలాదిమంది తరలి వస్తుండడంతో ఈ ప్రాంతంను అధికారులు శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు. తాడ్వాయిలో ఎక్సైజ్ ,పోలీస్, ఆర్టీసీ ,వైద్య ఆరోగ్యశాఖ, ఆర్డబ్ల్యూఎస్ ,తదితర విభాగాల అధికారులు వారం రోజులపాటు ఉండేందుకు బస ఏర్పాట్లు ముమ్మురంగా చేపడుతున్నారు. దీంతో మండల కేంద్రంలో సందడి సందడిగా మారుతుంది. దీనితో పాటు విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసేందుకు లైనులను ఏర్పాటు చేస్తున్నారు .మరో వారం రోజులలో ఏర్పాటుచేసిన బస కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయి. ఏదేమైనాప్పటికీ నేడు బుధవారం నుంచి మేడారం జాతర ఆరంభానికి నాంది పలుకుతుండడంతో భక్తులు అధిక సంఖ్యలో వస్తూ అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. మండల కేంద్రంలో సైతం అధికారులకు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు అధికార బృందం కృషి చేస్తుంది.

# పొలిటికల్ సర్వేలు....!

మొదటి పేజీ తరువాయి..

వివిధ సంస్థలతో విడతల వారీగా సర్వేలు చేయిస్తున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా పార్టీలు తమ అభ్యర్థులను సర్వేల ఆధారంగా బరిలో దింపేందుకు కసరత్తు చేస్తున్నాయి. శాసన సభ లో విలక్షణ తీర్పులు ఇచ్చిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఓటర్ల మనో గతం తెలుసుకునేందుకు పార్టీలు సర్వే బాట పట్టాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో మానుకోట, వరంగల్ లోక్ సభ స్థానాల పరిధిలో ఆయా శాసన సభ సెగ్మెంట్ వారీగా కుల సమీకరణలు, ఇతరాత్ర ప్రభావితం చేయ నున్న వర్గాలు వివిధ అంశాల వారీగా అభిప్రాయాలు సేకరించేందుకు వరుసగా సర్వేలు నిర్వహిస్తున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

### సెగ్మెంట్ల వారీగా ...

పార్లమెంట్ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొవడంతో గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా ఎంపి స్థానాల పరిధిలోని సెగ్మెంట్ల వారీగా ప్రభావితం చేసే అంశాలపై వివరాలు సేకరణ చేస్తున్నారు. ఓటర్ల నాడి పట్టడంపై సమాలోచన చేస్తున్నారు. ఓటర్ల నాటి పట్టి భారీ మెజార్టీ తో గెలుపొందడానికి పార్టీలు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తుకుంటు అందుకు సర్వేలు నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీపావులు కదుపుతోంది. ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు వీలైనన్ని గ్యారంటీ పథకాలను అమలు చేసి ఓటర్లను తమ వైపు తిప్పుకోవడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా బీజేపి శాసన సభలో గణనీయమైన ఓట్లను సాధించింది. ఉమ్మడి జిల్లాలో రెండు ఎంపి స్థానాలను గెలువాలన్న లక్ష్యంతో పదును పెడుతోంది. మోదీ హవా కొనసాగుతుండడంతో ఎంపి ఎన్నికలలో ఓటు బ్యాంకు పెరుగడమే కాకుండా ఎంపి స్థానాలలో బిజేపి జెండా ఎగుర వేయడానికి అందుకు అన్ని రకాల సమీకరణలు జాతీయ నేతలు నిర్వహిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవి చూసిన బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికలలో గెలిచి పరువు నిలపుకోవాలని యోచిస్తోంది. అందుకు కసరత్తు నిర్వహిస్తుంది.

### ఆశావహులు హైదరాబాద్లోనే...

లోక్సభ టికెట్ల ను ఆశించే వారు ఒకసారి అవకాశం ఇవ్వాలని లాబియింగ్ మొదలు పట్టారు. పలువురు ఆశావహులు హైదరాబాద్లోనే మకాం వేసి టికెట్ల కోసం గాడ్ ఫాదర్ ల చుట్టు ప్రదక్షణ చేస్తున్నారు. మరి కొందరు ఢిల్లీ నేతల తో టచ్లో ఉన్నట్లు సమాచారం. టికెట్ల కోసం ఎవరి స్థాయిలో వారు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ ద్విముఖమా త్రిముఖమా అనే అంశంపై కూడా సర్వే నిర్వహిస్తున్నారని తెలిసింది.

## జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసే దాకా ప్రభుత్వం పై పోరాటం చేయాలి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ : మలిదశ తెలంగాణ ఉద్యమ తరహాలో బోనాలు ఎత్తుకొని అసెంబ్లీలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసే దాకా కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపు నిచ్చారు. మంగళవారం శ్యామల గ్రాండ్ ఏసి పంక్షన్ హాల్లో పూలే యునైటెడ్ ఫ్రంట్ , భారత జాగృతి సంయుక్తంగా బీసీ హక్కుల సాధనకై మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు కోసం పోరాడింది , 2012 మే నెలలో హైదరాబాద్ అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కొట్లాడింది భారత జాగృతి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టోలో 42 శాతం ఉన్న బీసీలు ఉంటారని ప్రభుత్వం వచ్చాక ఆరు నెలల లోపే బీసీ జనగణ చేపడతామని చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలైనా బీసీ జన గణపై కాంగ్రెస్ స్టెప్ కూడా తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణను చేపడితే 24వేల మంది బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ అందుతుందని చెప్పారు. 2024– 25 సంవత్సరానికి త్వరలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో బీసీల అభివృద్ధికి రూ. 20 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ స్లాబ్ ప్లాన్ కు చట్ట భద్రత కల్పించి ఎంబీసీ మంత్రి శాఖ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని సూచించారు.

యుపిఎస్సీ ఎగ్జామ్స్లో బహుజన వర్గాల ప్రజలు తీవ్ర అన్యాయానికి గురయ్యారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. మలి దశ తెలంగాణ ఉద్యమ తరహ లో బోనాలు ఎత్తుకొని అసెంబ్లీలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేయాలని సూచించారు. సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, పూలే యునైటెడ్ ఫ్రండ్ ఫోరం కన్వీనర్ గట్టు రామ చంద్రరావు, వి. ప్రకాశ్, భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజ య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాల అభివృద్ధే

# ప్రభుత్వం లక్ష్యం





మొదటి పేజీ తరువాయి..

పలు అభివృద్ధి కార్యక్రమాలకుశంకుస్థాపన లు చేసినా అనంతరం నూతన మండల ప్రజాపరిషత్ కార్యాలయం ప్రారంభోత్సవం చేసి సభలో పాల్గొన్నారు. అర్ధం రాత్రి పలిమేల మండలంలో పల్లె నిద్ర చేశారు. పలిమేల గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం పలిమేల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకస్థాపణలు చేసి మాట్లాడారు,మారుమూల మూల మండల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు, పలిమేల మండల కేంద్రంలో ప్రాథమికఆరోగ్య కేంద్రానికి కోటి 43 లక్షలు,పలిమేల మండలానికి సంబందించిన ప్రభత్వ కార్యాలయాలు ఒకేచోట ఉండేవిందంగా సమీక్రుత మండల కార్యాలయాల భవనాలకు 90లక్షలు. అంగన్వాడీ భవనాలకు 32లక్షలని ధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.పలిమేల మండలం లో అంగన్వాడీ భవనాలు లేని ప్రాంతాల్లో కొత్తగా నిర్మించుటకు ప్రతి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆయన ఆదేశించారు, మారుమూల ప్రాంతాల రవాణా సౌకర్యం కొరకు రింగు రోడ్డు నిర్మాణం పూర్తిచేశామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం కోసం పలిమేల మండల కేంద్రం నుండి హన్మకొండ కు బస్సు ను ప్రారంభించారు.అనంతరం అదే బస్సులో కలెక్టర్ భవేశ్ మిశ్రా తో కలిసి పంకేన గ్రామం వరకు ప్రయాణించారు, పంకెనలో ని కస్తూరీ బాగాంధీ పాఠశాలను సందర్శించారు. అక్కడి విద్యార్థినిలతో ముచ్చటించి డిజిటల్ తరగతులను పర్యవేశించారు.ప్రత్యేక సంకల్పంతో ఉన్నత చదువులు చదువుకున్న మారుమూల మండల యువత నైపుణ్యాలను పెంపొందించే విధంగా శిక్షణ కేంద్రాన్ని పలిమేల మండల కేంద్రంలో ఏర్పాటు చేయడంతో పాటు ముందు ముందు నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని యువత కు నైపుణ్యాన్ని పెంచి ఆర్థిక భద్రతకు అవకాశాలు కల్పించే విధంగా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రణాళికబద్ధంతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.ఈ కార్యక్రమం లోజిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీఓ హేమ, ఎంపీపి బుచ్చక్క, ఎంపీటీసీ కళ్యాణి, మాజీ ఎంపీపి చిన్నన్న,సర్పంచ్ వెంకటస్వామి, నాయకులు రామ్మోహన్, రాజేందర్,రాజన్న. మల్లన్న. పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

# భూమి సునీల్‌కు పితృ వియోగం

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్




కురవి ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ భూసమస్యల సలహాదారుడు, ధరణి కమిటీ సభ్యుడు 'భూ మి' సునీల్‌రెడ్డి తండ్రి మేక సంజీవరెడ్డి (70) గుండెపో టుతో సోమవారం హైద రాబాద్ లో మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రెడ్యానాయక్ వెంట బి ఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి,మండల అధ్యక్షులు తోట లాలయ్య,బి ఆర్ఎస్ నాయకులు బజ్జూరి వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు వడ్లకొండ వీరమల్లు, బి ఆర్ ఎస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్, తదితరులున్నారు.

## మేడారం జాతర జంపన్న వాగు వద్ద..గజ ఈతగాళ్ళను

### ఆదివాసీ ఫిషర్ మెన్ సొసైటీ సభ్యులనే నియమించాలి



ఏటూరునాగారం, ఫిబ్రవరి 06,( మేజర్ న్యూస్ సూర్య ): శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతర 2024 ఫిబ్రవరి నెలలో లో,జరిగే మేడారం జాతరలో ఆదివాసి గిరిజన ఫిషరీస్ శాఖ నుంచి, 200 పై చిలుకు గజ ఈతగాళ్లను జంపన్న వాగులో ఏర్పాటు చేయాలి. జంపన్న వాగు ప్రారంభం నుంచి చిలకల గుట్ట దాకా, 12 పాయింట్లను ఏర్పాటు చేశారు. గజ ఈతగాండ్లను ఏర్పాటు చేసేటువంటి,అవకాశం డిపార్ట్మెంట్ నుండి ఏర్పాటుచేయాలి. ఇప్పటివరకు రాజమండ్రి నుంచి, గజ ఈతగాళ్లను తీసుకొచ్చి ఏర్పాటు చేసేటువంటి ,ఆనవాయితో వస్తుంది. అట్లాంటిది కాకుండా మా సమ్మక్క సారలమ్మ తల్లుల దగ్గర,మీమే సేవ చేస్తామనే ఉద్దేశంతో, ఫిషరీస్ డిపార్ట్మెంట్ సొసైటీలకు సంబంధించిన, వాళ్ళు కలెక్టర్,కు మంత్రి సీతక్క కు ,కూడా రిప్రెంటేషన్ ఇచ్చారు. అది త్వరలో ఆదివాసి ట్రైబల్ ఫిషర్ మెన్ కోపరేటివ్ సొసైటీ, ఏవైతే ఉన్నాయో వారినే నియమించాలి.అని ఆదివాసీ నాయకులు ఆరోపించారు.



## ద్రోణాచారి అవార్డు గ్రహీత, ఇండియా, అథ్లెటిక్ కోచ్ నాగపురి రమేష్

### క్రీడా స్థలంలో ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారుల వద్దకు సందర్శన

ఏటూరునాగారం, ఫిబ్రవరి 06,( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూర్ నాగారం, జిల్లా పరిషత్ పాఠశాల, క్రీడా ప్రాంగణం లో ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతోని, మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల ,చాలా ఉపయోగాలు ఉన్నాయని, క్రీడల వల్ల, భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్ళొచ్చని, మంచి టాలెంట్ ఉన్న క్రీడాకారులు మన ఊర్లలో, ఉన్నారని వారి టాలెంట్ ని ,వెలుగులోకి తీసుకొస్తే, భవిష్యత్తులో భారతదేశం తరపున,పెద్ద క్రీడలు, ఆడే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. క్రీడా ప్రాంగణంలోకి, రాగానే కోచ్ పర్వతల కుమారస్వామి రమేష్ ను , గౌరవం గా సన్మానం చేయడం జరిగింది. పుష్పగుచ్చంతో క్రీడాకారులు రమేష్ కు స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో నాగరాజ్ కోచ్, ఏటూర్ నాగారం వాకర్స్ అసోసియేషన్,టీమ్ సభ్యులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ రెడ్డికి బాల్క సుమన్ క్షమాపణలు చెప్పాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చొల్లేటి మాధవ రెడ్డి



సంగెం ఫిబ్రవరి 06 ( మేజర్ న్యూస్ సూర్య): సీఎం రేవంత్ రెడ్డికి చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతా అని అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు చొల్లేటి మాధవ రెడ్డి అధ్వర్యంలో మంగళవారం సంగెం మండలం కేంద్రంలో బాల్క సుమన్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు.బాల్క సుమన్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని సీఎం రేవంత్ రెడ్డికి వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్యారాణి,బ్లాక్ కాంగ్రెస్ నాయకురాలు అప్పాల కవిత,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు అచ్చ నాగరాజు ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుండేటి రాజు, సీనియర్ నాయకులు జనగాం రమేష్,బొమ్మల కట్టయ్య,నరసింహ నాయక్,జున్న రాజమల్లు, మాజీ సర్పంచులు ఇండ్ల రవి,పోతుల ప్రభాకర్, ఎల్లయ్య,పెద్దగొని లక్ష్మి నారాయణ,మండల ఉపాధ్యక్షుడు గుల్లపల్లి చంద్రశేఖర్,దండ నరేష్,సదిరం చంద్రమౌళి,మరియు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, మెట్టుపల్లి భాస్కర్, గుండేటి రాజేష్, ఆగపాటి రామకృష్ణ, కందిమళ్ళ శ్రీకాంత్, పబ్బోజు సత్యం,గుగులోతు స్వామి, బొమ్మల పెద్దస్వామి,కట్ల నాగరాజు మరియు వివిధ గ్రామాల పార్టీ ఉపాధ్యక్షులు, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలి

### హెచ్ఎం గోపాల శ్రీధర్




కేసముద్రం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి,లక్ష్యాన్ని సాధించి,తల్లిదండ్రుల కలలు సాకారం చేయా లని రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం.గోపాల శ్రీధర్ అన్నారు. మంగళవారం మండలంలోని రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీంతో పాటు పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు సురేఖ ను సత్కరించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని అన్నారు. విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని, క్రమశిక్షణతో చదివి అనుకున్నది సాధించాలని హెచ్ఎం గోపాల శ్రీధర్ ఆకాంక్షించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు సురేఖ మాట్లాడుతూ రంగాపురం పాఠశాలలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం.గోపాల శ్రీధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా దీక్షిత్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సరిత, రాజ్ కుమార్, వోమ సంతోష్,అశోక్ లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఆర్థిక సంస్కరణల పితామహుడు

# పివి నరసింహారావుకి భారత రత్న ఇవ్వాలి

### యూత్ కాంగ్రెస్ యువజన, రాష్ట్ర నేతకానీ యువజన నాయకుడు రాజబాబు నేత మహా



ముత్తారం ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గం నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి మంత్రి గా, ముఖ్య మంత్రి గా మరియు దేశ ప్రధానిగా ఎన్నికయ్యారు. దక్షిణాది రాష్ట్రల నుండి ముఖ్యంగా తెలుగు రాష్ట్రముల నుండి ప్రధానిగా ఎన్నికయ చరిత్ర సృష్టించారు.రాజీవ్ గాంధీ మరణంతరం మైనార్టీ ప్రభుత్వాన్ని సమర్త వంతంగా అయిదు సంవత్సరాలు నడిపి చరిత్ర సృష్టించారు.ఆ సమయం లో దేశ ఆర్థిక వ్యవస్థ పతనవస్థలో ఉంది ఒక వైపు పాక్ ప్రేరేపితే ఉగ్ర వాదం, నక్షలిజం,భూపోరాటాలు చెల రేగుతున్న తరుణం మరో పక్క మైనర్ట్ ప్రభుత్వం, నూతన ఆర్థిక సంస్కరణ లకు పునాదులు వేసి ఎకనామిక్ రిఫార్మర్ అఫ్ ఇండియా గా ప్రసిద్ధి చెందారు.లిబరైజెషన్, ప్రవేటైజెషన్, గ్లోబలైజెషన్ (ఎల్ పి జి) అన్న పీవీ విధానం దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించింది.దేశం లో టెక్నాలజీ అయితే ఐ టి, ఎలక్ట్రానిక్, పరిశ్రమలు స్థాపనకు పెద్ద పీఠ వేసి యువతని ఉగ్ర వాదం నుండి ఉపాధి వైపు మల్లిం చారు.కరీంనగర్ లో లక్షలాది మం దిని ఉన్నత విద్య వంతులుగ తీర్చి దిద్దిన ఎస్ ఆర్ ఆర్ కాలేజీ ఆరం భంలో 1959 గవర్ణింగ్ కౌన్సిల్ లో ఆయన సభ్యుడిగా కాలేజీ అభివృద్ధి కి కృషి చేశారు. తెలంగాణా – మహారాష్ట్ర కలిపే పెద్దపల్లి నుండి నిజామాబాద్ రైల్వే మార్గం ఆయ న చొరవతోనే సా ధ్యం అయింది.



మంథని నుండి 1957 లో తొలి సారిగా ఎమ్మెల్యేగా గా గెలిచి రాజకీయంగ వెనుదిరిగి చూడకుండా ఎమ్మెల్యేగా, ఎంపీ గా, రాష్ట్ర మంత్రి, ముఖ్య మంత్రి గా కేంద్రం మంత్రి, ప్రధాన మంత్రి గా ఇలా అన్ని రకాల పదవులకు వన్నె తెచ్చారు.ఇతను బాహుబషా కోవిధుడు దాదాపు పదనాలుగు భాషలలో అనర్గలంగా మాట్లాడాగల నేర్పరి.ఇంతటి మహనీయునికి భారత రత్న ఇవ్వక పోవడం ఏమిటి అనితమిళ నాడు, బీహార్, ముఖ్య మంత్రులకు,పాకిస్తాన్, సౌత్ ఆఫ్రిక ప్రజలకు దక్కిన అత్యున్నత పురస్కారం మా కరీంనగర్ ముద్దు బిడ్డా మంథని మాజీ ఎమ్మెల్యే, దేశ మాజీ ప్రధానికి దక్కక పోవడం ఏమిటి కేంద్రప్రభుత్వం మాజీ ప్రధాని పీవీ నర్సింహా రావుకు భారత రత్న ఇవ్వాలి అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులడు మరియు నేతకానీ రాష్ట్ర యువజన నాయకులు తాటిపల్లి రాజబాబు నేత మఓ ప్రకటనలో కేంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతిపత్రం

మహాదేవపూర్. ఫిబ్రవరి 6మేజర్ న్యూస్ సూర్య: గిరిజన వసతి గృహాల్లో పనిచేస్తున్న సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఐటి, పరిశ్రమ ల శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసి వినతిపత్రం అందజేశారు.సోమవారం మహాదేవపూర్ పర్యటనకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబును తెలంగాణ రాష్ట్ర గిరిజన వసతి గృహాలు ఆశ్రమ పాఠశాల సంఘం జిల్లా అధ్యక్షుడు తులసి రామ్ నాయక్ ఆధ్వర్యంలో కలిసారు.గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో డైలీ వైస్ కాంటిజెంట్ వర్కర్లుగా పనిచేస్తున్న వర్కర్లకు టైం స్కేల్ వర్తింపచేయాలని సుప్రీంకోర్టు హైకోర్టు ఆర్డర్ల ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల సంఘం జిల్లా అధ్యక్షుడు తులసి రామ్ నాయక్ మంత్రి ని కోరారు.అర్హులైన వారికి పర్మనెంట్ చేయాలని, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ కు పంపిన ప్రతిపాదనల ప్రకారం 35 కోట్లు విడుదల చేసి జీతాలు ఇప్పించాలని గత 20 సంవత్సరాలుగా ఇలా పనిచేస్తున్న 300 మంది చనిపోయారని వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ములుగు జిల్లాలో పనిచేస్తూ చనిపోయిన కుటుంబాలను ఉద్యోగాలు ఇచ్చిన ఇప్పటివరకు జీతాలు ఇవ్వడం లేదని వెంటనే జీతాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సెలవులతో కూడిన 12 నెలల జీతం ఇప్పించాలని మంత్రి దృష్టిక వెళ్లారు.మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి ప్రత్యేక వర్గాలను ఏర్పాటు చేయాలని హెల్త్ కార్డులు వర్తింపజేయాలని హైకోర్టు ఆర్డర్ ప్రకారం నల్గొండ జిల్లాలో వర్తింపజేస్తున్న టైం స్కేల్ తమకు వర్తింపజేయాలని మంత్రికి సమర్పించిన వినతిపత్రం లో కోరారు.మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన వారిలో ఖదీర్ జావిద్ కిషన్ నాయక్ శ్రీనివాస్ పార్వతి శ్రీదేవి సత్తెమ్మ లక్ష్మి సరోజన వీరస్వామి ఉన్నారు.

## బలుపు తగ్గించుకో బాల్క సుమన్

**బరితెగించి మాట్లాడితే బట్టలూడదీస్తాం,జాగ్రత్త**

**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై ఫైర్ అయిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాయని శ్రీనివాస్ రెడ్డి**



బయ్యారం ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబా బాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రం లోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ,సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి అనే కనీస మర్యాద లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తూ చెప్పు చూపించడం వారి దిగజారుడు తనానికి పరాకాష్ట అని వారన్నారు. అధికారం పోయి రెండు నెలలు కూడా పూర్తి కాకుం డానే పిచ్చెక్కి ఇలా ప్రవర్తించడం సరైనది కాదని ఇలా చేస్తే ప్రజల త్వరలో రోడ్లపై ఉరికిచ్చి ఉరికిచ్చి కొడతారని వారు తెలియజే శారు... కెసిఆర్ దగ్గర బానిసత్వానికి అలవాటు పడిన బాల్క సుమన్ వాస్తవాలను తెలుసుకొని ప్రజా సాక్షిగా బేషర్తుగా, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలి లేదంటే రిటన్ గిఫ్టుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పది చెప్పులతో నీ దవడలు పగులగొట్టే సమయం త్వరలోనే వస్తుందని తెలుసుకోవాలన్నారు. మీరు మీ పార్టీ చేసిన అక్రమాలు అన్నింటిని త్వరలోనే ప్రజలకు బహిర్గతం చేసి మిమ్మల్ని అందరిని ప్రజల సమక్షంలోనే పాతాళంలోకి తొక్కుతామని వారు హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డి కనుసైగచేస్తే పాతాళానికి తొక్కేస్తాం

**డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్**

**వెంటనే క్షమాపణ చెప్పకపోతే ఉరికొచ్చికొడతాం**

నెల్లికుదురు ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్(సూర్య): ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల శవాలపై రాజకీయం చేసిన బతుకు బాల్క సుమన్ ది అలాంటివాడు రేవంత్ రెడ్డి పైఅవాకుల చివాకులు వాగితే ఊరుకునేది లేదని,రేవంత్ రెడ్డి కనుసైగా చేస్తేక్షణంలో నిన్ను పాతాళానికి తొక్కేస్తామని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతూబాలాజీ నాయక్ అన్నారు.మంగళవారంమండల కేంద్రంలోనికాంగ్రెస్ పార్టీ క్యాంపుకార్యాలయంలో రేవంత్ రెడ్డి పై బాల్కసుమన్ చేసిన వ్యాఖ్యలనువ్యతిరేకిస్తూ డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతు కెసిఆర్ కాళ్ల దగ్గర చెప్పులు మోసే ఓ పనికిమాలిన కుక్క బాల్కా సుమన్ తెలంగాణ రాష్ట్ర ఏనుముల రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి కాదు బిడ్డ నీది వెంటనే క్షమాపణ చెప్పకపోతే తెలంగాణలో ఉరికిచ్చిఉరికిచ్చి కొడతాం బిడ్డఅని హెచ్చరించారు.తెలంగాణ సంపదను అంతా దోచుకుని ఫామ్ హౌస్ లోని నేలమాలిగల్లో దాచి పెట్టిన కేసీఆర్ భరతం త్వరలోనే పడతాంమని అరె ఓ రండ బల్క సుమన్ మా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనుసైగా చేస్తే చాలునిన్ను పాతాళనికి తోక్కడం ఖాయంనువ్వు కేసీఆర్,కేటీఆర్ సంకనాకి ఎన్ని కుంభకోణాలు చేశావో అన్ని బయటపెడతాం రా దొంగ..త్వరలోనే తెలంగాణలో నువ్వు ఎక్కడ తిరిగిన అడ్డుకుంటాం.కెసిఆర్ చెప్పులు మోసే కుక్క నువ్వు చూపించిన చెప్పుతోటి నిన్ను కొడతం రా లుచ్చా..బద్మాష్.. ఖబర్దార్..వెంటనే



మా నాయకుడు రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ పెరుమాండ్లగుట్టయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నబోయిన శ్రీనివాస్,ఎస్సి సెల్ మండలం అధ్యక్షులు జెల్ల యాకన్నా, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ జిలకరయలాద్రి, నాయకులుభాస్కర్,నరేంద్రర్, శ్రీను,రమేష్,పిడుగు.రాము, తుళ నరేందర్ వేణు జగదీష్ కొప్పు శీను మౌలానా,బిక్షపతి,సంతోష్ శ్రీనివాస్,రమేష్వేణు, రవి,సురేష్, బిక్సపతి, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఏటూరు నాగారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ఏటూరునాగారం, ఫిబ్రవరి 06,(మేజర్ న్యూస్ సూర్య): 04 ఫిబ్రవరి న ఖమ్మం లో, జరిగిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జిల్లా పరిషత్ పాఠశాల, ఏటూరునాగారం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్ -17 బాలికల -50కేజీ విభాగం లో చామర్తి ఐశ్వర్య బంగారం పథకం తో పాటు గ్రాండ్ ఛాంపియన్ గా, నిలిచింది.అండర్ -17 బాయ్స్ -45కేజీ విభాగం లో ఎండ్ తౌఫిక్ బంగారం పథకం. అండర్ -14 బాయ్స్ -35 కేజీ విభాగం లో, వసంత విశాల్ సిల్వర్ మెడల్ సాధించారు. అని కోచ్ ఎండి అబ్బు విలేకరులకు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా పరిషత్ పాఠశాల హెడ్ మాస్టర్ వి సాంబశివరావు, పాఠశాల పిఈటి,సిహెచ్ రవి, కోచ్ ఎండ్ అబ్బు, పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం అభినందించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు, క్రీడాలలోనూ ప్రతిభ కనబర్చాలని తెలిపారు.

## ''బాల్క సుమన్' పై కఠిన చర్యలు తీసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య**



వర్ధన్నపేట, ఫిబ్రవరి 06, (మేజర్ న్యూస్ సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, బేషరతుగా సిఎం రేవంత్ రెడ్డి కి బాల్క సుమన్ క్షమాపణ లు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తన స్థాయిని మరిచి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఇష్ట రాజ్యాంగ వ్యావరించడం మానుకోవాలని,లేదంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లేపక సమ్మయ్య,మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు దుబ్బ ఎల్లయ్య, పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**వర్ధన్నపేట బిఆర్ఎస్ నాయకులు**

వర్ధన్నపేట, ఫిబ్రవరి 06,(మేజర్ న్యూస్ సూర్య):మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వర్ధన్నపేట జడ్పిటిసి మార్గం బిక్షపతి అన్నారు.మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, పులి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి వర్ధన్నపేట జడ్పిటిసి మార్గం బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, మా నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పైన రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను పూర్తిస్థాయిలో ఖండిస్తున్నాం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి చావు అంచుల దాక వెళ్లి రాష్ట్రాన్ని సాధించిన చంద్రశేఖర రావు తొమ్మిది సంవత్సరాల ఆరు నెలల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగి ఏ ఒక్క ప్రతిపక్ష నాయకుడిని కూడా అవహేళనగా మాట్లాడలేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అనతి కాలంలోనే దేశంలోనే ఒక నెంబర్ వన్ రాష్ట్రంగా అటు అభివృద్ధి లోనూ,సంక్షేమంలోనూ ముందుకు తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని చెప్పారు. కెసిఆర్ కొట్లాడి తెచ్చిన తెలంగాణలో నువ్వు ముఖ్యమంత్రి అవ్వడం జరిగిందని,అలాంటి నువ్వు కేసీఆర్ కించపరిచి మాట్లాడటం నీ విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం జల యజ్ఞం తో ధన యజ్ఞం చేసుకున్న చరిత్ర మీది అని, మీ



ప్రభుత్వంలో ఐపిఎస్ లను జైల్లో పెట్టిన నీచమైన చరిత్ర మీ కాంగ్రెస్ పార్టీకి ఉందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక సంస్కృతి ఉంది నీ పార్టీ ఢిల్లీలో చేసే చెంచా రాజకీయాలను స్వచ్ఛమైన తెలంగాణ రాష్ట్రంలో రుద్ద వద్దని, ఒకవేళ ఇదే కొనసాగితే నీ సీల్ కవర్ పోస్ట్ ఉస్ట్ అవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిలివెరు కుమారస్వామి,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, మాజీ మండల మహిళ అధ్యక్షురాలు బొచ్చు జ్యోతి యాదగిరి,కన్నం కుమారస్వామి, కొండేటి భాస్కర్,కంజార్ల రవీందర్,పిట్లల రాజు,మల్లెపాక భాస్కర్, నందిపాక భాస్కర్,పాక సుజాత,సింది సాయిలు,కొండే టి.రాజు,పసునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుంది

## అఖిల భారత రైతు జిల్లా నాయకులు సాయిలు

నెల్లికుదురు ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్(సూర్య) కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిపది సంవత్సరాలు పూర్తయినరైతుల సమస్యలు పరిష్క రించలేదని,కేంద్రబిజెపి ప్రభుత్వంకార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని అఖిలభారతరైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలుఅన్నారు.మంగళవారం మండలంలోని సొల్ల తండాగ్రామ పంచాయతీ పరిధిలోని చనిగకుంట తండాలోరైతు కూలీ సంఘం ఆధ్వర్యం లో బిజెపి కార్పొరేట్ పెట్టుబడిదా రులకు కొమ్ముకాస్తున్న మోడీప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు వ్యవసాయ ఎద్దులతో అరుకలుకట్టి నిరసనర్యాలీ నిర్వహించారు.అనంతరం సాయిలు మాట్లాడుతూ. కేంద్ర బిజెపి కార్పొరేటు శక్తులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వ కి వ్యతిరేకంగా 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. అందులో భాగంగా ర్యాలీ చేయడం మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫ ల్యాలపై చార్జి టు ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి క్యాంపె యిన్ చేయాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని యూనియన్ ఉద్యోగ సంఘాలు అఖిలభారత ఫెడ రేషన్, కిసాన్ సయుక్త మోర్చా అఖిల భారత స్థాయిలో నిర్వహించాయని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారాన్ని కొచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అయినా రైతన్న కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదు భారత్ వెలిగిపోతుంది అత్యధిన్ హాయిగా విశ్వ గురువు ఆత్మనిర్భల్ భారత మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు దాల్చిన ఏమి జరగలేదు బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారునేడుఉద్యోగకల్పన పడిపోయిందని, నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట సాయికి చేరిందని, శ్రామికుల నిజవేతనాలు 20% తగ్గిపోయి ప్రపంచంలోనే 125 దేశాల్లో ఆకలితో భారత్ ఒక వంద 11వ స్థానంలో ఉంది మానవ అభివృద్ధిలో 191 దేశంలో ఇండియా 132 స్థానంలో ఉందనిఅన్నారు.హ్యాపీనెస్ ప్రకారం సంతోష జీవన చూచి లాభాలు గరిష్ట సాయికి చేరాయి 2023 పాలకులు




కార్పొరేట్లకు ఒకటి పాయింట్ రెండు పాయింట్ 14 లక్షలు కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారు 2019 22 మధ్య కాలంలో మధ్యకాలంలో ఒక శాతంగా ఉన్న కార్పొరేటు వాస్తవ ఆదాయం 30% వృద్ధి చందగా పేదల వాస్తవ ఆదాయం 11% పడిపోయింది ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కన్నీ విని ఎరగని రీతిలో 30 నుండి 56% వరకు పెరిగాయి పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పనుల వాటాను 243 శాతానికి పెంచింది ఉద్యోగాలు అందుబాటులో లేనందున స్వయం ఉపాధిలో సరైన వేతనం లేని కార్మికుల కుటుంబాలు పెరిగిపోతున్నాయి స్విచ్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదల వారి బ్యాంకుల ఖాతాల్లో 15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటలు మర్చిపోయారనిఎద్దేవా చేశారు.మోడీ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా మారాయి ప్రభుత్వ రంగస్థల సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరువు చేస్తున్నది వాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% వాటాలు తెగ తెగ నమ్ముతున్నది నేషనల్ మా అని ట్రైజేషన్ పైపులైన్ ఎన్ఎంపి పాలసీ ద్వారా మౌలిక వసతు లను లీజు పేరుతో ప్రవేటికరిస్తున్నదని, పిఎఫ్ పెన్షన్ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నది సింగరేణిలోని ఈ బొగ్గు గనులను వేలం చేయడానికి విష ప్రయత్నం చేస్తున్నది కార్మికులు మధ్యతరగతి ప్రజల్లో అత్యధికులు పాలసీదారులుగా ఉన్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగబడిందనిఅన్నారు. కార్పొరేట్ ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తున్నది ఈ విధానాలు ఉద్యోగాల భద్రత పాటు దేశ ఆర్థిక సౌలభ్యనకే ముప్పు చేస్తున్నాయి అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోట్లను కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది సమ్మె హక్కులను కాలరాస్తున్నదని,పిఎఫ్ ఈఎస్ఐ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నది తిరిగి 12 గంటల పని విధానం అమలులోకి చేస్తున్నది కాంట్రాక్టు లేబర్ విధానాన్ని అన్ని రంగంలో పెంచి రంగాల్లో మరింత పెంచి శ్రమ దూపిడికి గురి చేస్తున్నది కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు నిర్వహించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించటం లేదు కోట్లాదిమంది కార్మికులకు ఎక్కడ వర్తించే ఈ పి ఎస్ పెన్షన్ నెలకు పదివేలకు పెంపు సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ ఓపిఎస్ ను పునరుద్దేకరణను వ్యతిరేకిస్తున్నది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ పే కమిషన్ను నియమించకుండా గ్యాప్యం లో కేంద్ర ప్రభుత్వం బాధ్యత వీటిని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నదని అన్నారు.2014లో స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటలకు ఎం ఎస్ పి మినిమం సపోర్టు ప్రైస్ చెల్లిస్తామన్న ఆమెని బిజెపి ప్రభుత్వం నిలబెట్టుకోలేదు అన్ని వ్యవసాయ ఉత్పత్తుల కు మద్దతు ధర ఏసి టూ ప్లస్ 50% ఉండేలా చట్టబద్ధత కల్పించాలని కేరళ తలలో రుణ విమోచన చట్టం తీసుకురావాలని అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని విద్యుత్ సౌరణ చట్టం ద్వారా విద్యుత్ రంగా ప్రవేటికరణ నిలుపుదల చేయాలని మూడు రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సుదీర్ఘకాలంగా సైప్త కిసాన్ మోర్చా చేస్తున్న డిమాండ్లను పట్టించుకోవడం లేదు కార్పొరేటు అనుకూల నయా ఉదారవాద ఎజెండాలను దూకుడుగా ముందుకు తీసుకు వెళుతూనే కార్పొరేట్ మతోన్మాద శక్తుల వైఫల్యాలు ప్రజల రోజువారి సమస్యలను దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఊరుగుల లింగన్న డివిజన్ నాయకులుఆశోద యాకోబు నాగన్న యాకన్న మైబు సోమల పిడిఎఫ్ జిల్లా అధ్యక్షులు గడ్డల రాము వెంకన్న పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర డీజీపీ రవి గుప్త**

**-నెలవారీ నేర సమీక్ష సమావేశం**




మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్(సూర్య): పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవి గుప్త అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన నేర సమీక్షా సమావేశం లో మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య సమీక్ష లో పాల్గొన్నారు. ఈ సమీక్షలో డిసెంబరు నెలలో మొత్తం నేర పరిశోధన గ్రేవ్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ప్రాసిక్యూషన్, మహిళలపై నేరం, పోక్సో చట్టం కేసులు, ఎస్సి,ఎస్టీ,ఎన్ డి పి ఎస్ చట్టం కేసులు, ఫంక్షనల్ వర్టికల్స్, సైబర్ క్రైమ్స్, హెచ్ ఆర్ఎంఎస్ పై తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవి గుప్త రాష్ట్ర స్థాయి ఆన్లైన్ నెలవారీ సమీక్ష లో చర్చించారు.ఈ సమీక్షలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య,టౌన్ డీఎస్పీ సత్యనారాయణ, సీసీఎస్ డీఎస్పీ మోహన్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్ అధికారులు పాల్గొన్నారు.



## బయ్యారం స్టీల్ ప్లాంట్ నిర్మాణానికై పోరాడుతా

**సీతారామ ప్రాజెక్ట్ డిజైన్ మార్చి అన్ని మండలాలకు నిరంధిస్తాం**

**బయ్యారం పెద్ద చెరువు రిజర్వాయర్గా మారుస్తాం**

**నాకు ఒక్క అవకాశం ఇవ్వండి.. మానుకోట పార్లమెంటును అభివృద్ధి పథంలో నడిపిస్తా..**

**టిపిసిసి సభ్యులు లకావత్ లక్ష్మి నారాయణ**



బయ్యారం ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రం స్థానిక విబిటి ఫంక్షన్ హాల్లో ఈ రోజు ఎల్,హెచ్, పి, ఎస్,ఏక్ మంత్రో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వాంకుడోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి సభ్యులు లాకవత్ లక్ష్మణ్ నారాయణ హాజరై మీడియా మిత్రులతో మాట్లాడు తూ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీకి ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందించానని, పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ నిలబెట్టడానికి కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా ముందు వరుసలో ఉన్నానని నిరంతరం వారికి రక్షణగా ఎల్లవేళలా కాపాడుకున్నానని అన్నారు. పార్టీ కోసం నీతి నిజాయి తీగా కష్టపడి పనిచేసిన వ్యక్తికి మహబూబాబాద్ ఎంపీ టికెట్ ఇస్తారని ఆశిస్తున్నాను. నాకు ఒక్క అవకాశం ఇచ్చి టికెట్ కేటాయిస్తే గెలుపొంది బయ్యారం మండలంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికై పోరాడి తెస్తానని, సీతారామ ప్రాజెక్ట్ లో కొంచెం డిజైన్ మార్చి బయ్యారం పెద్ద చెరువుకు నీళ్లు మళ్లిస్తే అది రిజర్వాయర్ గా మార్చవచ్చని దానివల్ల ఈ ప్రాంత రైతులకు దాదాపు 20,000 ఎకరాలకు నిరంధిస్తానికి కృషి చేస్తానని అన్నారు. అంతేకాదు ఈ ప్రాంతంలో ఎక్కువగా గిరిజనులు ఆదివాసులు నివసిస్తుంటారు వారిని అభివృద్ధి పరంగా మెరుగుపరుస్తానని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాబట్టి ఈ ఒక్క అవకాశం ఇచ్చి టికెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ ఏక్ మంత్రో స్టేట్ కోఆర్డినేటర్ భీమా, స్టేట్ ప్రధాన కార్యదర్శి వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నెట్ బాల్‌లో తృతీయ స్థానం

కేసముద్రం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ కు చెందిన విద్యార్థినికి జాతీయ స్థాయి నెట్ బాల్ లో తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బోరవానిలో జనవరి 31 నుంచి జరిగిన 36వ జూనియర్ జాతీయ నెట్ బాల్ ఫాస్ట్ ఫైవ్ ఛాంపియన్ షిప్ లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొన్న తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని గుగులోతు ఐశ్వర్య ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు తెలిపారు. తృతీయ స్థానం సాధించిన ఐశ్వర్యను కరస్పాండెంట్ యాకాంతం గౌడ్, ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్,పీఈటి డెక్క లక్ష్మణ్ ఉపాధ్యాయులు సన్మానించారు.



## న్యాక్ ఆధ్వర్యంలో ఉద్యోగాల కల్పన

**నిరుద్యోగ యువతి,యువకులకు శిక్షణ,ఉద్యోగ అవకాశాలు**

**కేసముద్రం మండల కేంద్రంలో**

**శిక్షణ తరగతులకు అప్లికేషన్‌లు ప్రారంభం**

కేసముద్రం ,ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్,లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా ల్యాండ్ సర్వేయర్ డిపెండెంట్ ట్రైనింగ్ మూడు నెలల శిక్షణ,ఉపాధి కార్యక్రమం కేసముద్రం మండలం కేంద్రంలో ప్రారంభం కానునట్లు సంబంధిత అధికారి ఎఫ్సి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇట్టి ట్రైనింగ్ పీరియడ్లో ఉచితంగా యూనిఫామ్ స్టేషనరీ ఐటమ్స్, మధ్యాహ్న భోజనంతో పాటు న్యాక్ నుండి స్కిల్ సర్టిఫికెట్ తో పాటు నిర్మాణ రంగ కంపెనీలలో ఉపాధి అవకాశములు కల్పించబడతాయని తెలిపారు.ఈ సంస్థ కల్పించే కోర్స్ ల్యాండ్ సర్వేయర్ శిక్షణకాలం మూడు నెలలు,శిక్షణకు కావలసిన అర్హతలు ఇంటర్ పాస్ లేదా ఐటిఐ, డిప్లమా చేసిన వారిని ఎంపిక చేస్తారని చెప్పారు. ఇట్టి శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వరకు వయసు కలిగి ఉండాలని తెలిపారు.ఇట్టి శిక్షణ కాలంలో అభ్యర్థులకు మధ్యాహ్నం భోజన వసతి కల్పించబడుతుందన్నా రు ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి బయోడేటా తో పాటు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,బ్యాంక్ అకౌంట్, క్యాస్ట్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు,తండ్రి లేదా తల్లి యొక్క లేబర్ కార్డు, నాలుగు కలర్ ఫోటోలు తీసుకురావాలన్నారు.ఈ అడ్మిషన్లు నేటి నుండి ప్రారంభం కానున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ శిక్షణ కాలమంతా కేసముద్రం లోనే నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.ఆసక్తి కల యువతి యువకులు మరింత సమాచారం కొరకు 9704280412, 9908315314 నెంబర్లను సంప్రదించాలని ఆమె తెలిపారు సంప్రదించాలని ఆమె తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి బాల్క సుమన్ క్షమాపణలు చెప్పాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోలినేని లింగారావు**



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 06 ( మేజర్ న్యూస్ సూర్య): సీఎం రేవంత్ రెడ్డిపై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, బేషరతుగా సీఎం రేవంత్ రెడ్డికి బాల్క సుమన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోలినేని లింగారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని..బాల్క సుమన్ చెప్పుతో కొడతానని అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు మండిపడ్డారు. బాల్క సుమన్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని సీఎం రేవంత్ రెడ్డికి వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. తన స్థాయిని మరిచి బాల్క సుమన్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బాల్క సుమన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు.

## వరద ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి, ప్రభుత్వ ఆర్థిక సహాయం 5 లక్షల చెక్కు అందచేత




ఏటూరునాగారం, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల 6 నెలల క్రితం ఏటూరునాగారం మండలం లోని, కొండాయి గ్రామంలో సంభవించిన,వరదల వలన చనిపోయిన ,ఎండి రషీద్ ఖాన్ కుటుంబానికి, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం రూపాయలు ఐదు లక్షల చెక్కును కుటుంబానికి, మంగళవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో ఖాజా మొయినోద్దీన్ వారికి అందించారు.ఇది వరకే కొన్ని కుటుంబాలకు అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయూబ్, ఖలీల్ ఖాన్,ఆర్ ఐ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై భద్రత పటిష్టం

**మేడారం వెళ్లే భక్తుల కోసం సౌకర్యవంతమైన ప్రయాణం**

**ట్రాఫిక్ పాయింట్ల ఏర్పాటు... ఆత్మకూరు సిఐ రవిరాజు**

ఆత్మకూర్ ఫిబ్రవరి 06, (సూర్య న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈనెల 21 నుండి ప్రారంభం కాబోతోంది. ఈ నేపథ్యంలో ఆరేపల్లి నుండి మహమ్మద్ గౌస్ పల్లి లిమిట్స్ వరకు 163 జాతీయ రహదారిలో భక్తులకు మెరుగైన ప్రయాణం కోసం ఆత్మకూరు సిఐ రవిరాజు తన సిబ్బందితో ముమ్మర పటిష్ట చర్యలు





చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం వివిధ ట్రాఫిక్ పాయింట్లను, ఓ ఆర్ ఆర్, డిస్టిక్ ల్యాండ్ స్కూల్ ఏరియా హోల్టింగ్ పాయింట్లు, ఎన్.ఎస్.ఆర్ గుడెప్పాడు క్రాస్ రోడ్, నీరుకుల్ల క్రాస్ రోడ్, కటాక్షపూర్ చెక్ పోస్ట్ పాయింట్, అదేవిధంగా రాంపులు, ముండ్ల పొదలను, జంగిల్ కటింగ్ లను శుభ్రం చేయడం జరిగిందన్నారు, జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న బావులను మూసివేశారు. రోడ్ల కిరువైపులా రేడియం స్టిక్కర్లు అతికించామని తెలిపారు, కటాక్ష పూర్ వంతెనను ప్రయాణానికి అనుకూలంగా రోడ్డు మరమ్మత్తులు చేపట్టామన్నారు. మేడారంకు వెళ్లి వచ్చే భక్తులు తమ యొక్క వాహనాలను తక్కువ వేగంతో ప్రయాణించి ఇతర ప్రయాణికులకు ఆటంకం కలగకుండా చూడాలని పేర్కొన్నారు.

## మేడారం జాతర స్పెషల్ బస్సుల ఏర్పాటుకు ఆత్మకూరు బస్టాండ్ పరిశీలన

**ఈ సారి 40 బస్సులు కేటాయింపు**

**ఆర్టీసీ ఉన్నతాధికారులు**



ఆత్మకూరు ఫిబ్రవరి 06, (సూర్య న్యూస్): దేశంలోనే రెండవ కుంభమేళగా పిలవబడుతున్న ప్రసిద్ధిగాంచిన సమ్మక్క సారలమ్మ మేడారం జాతర కు భక్తులు వెళ్లేందుకు కోసం ఆర్టీసీ అధికారులు ఆత్మకూరు బస్టాండ్ పరిశీలించారు. మంగళవారం సికింద్రాబాద్ డిప్యూటీ ఆర్ ఎం ఎస్ భీమిరెడ్డి, డిప్యూటీ ఆర్ ఎం సురేష్ చౌహాన్, రాణిగంజ్ డిఎం లక్ష్మి ధర్మ, సీఐ మేడ్చల్,ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఆత్మకూర్ బస్ స్టేషన్ను పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్మూర్ డిపో ఆర్టీసీ స్పెషల్ బస్సులను నడిపించామని, గత సంవత్సరం రాణిగంజ్ స్పెషల్ బస్సులను నడిపామని అదే విధంగా ఈ సంవత్సరం కూడా రాణిగంజ్ బస్ డిపో నుండి 40 స్పెషల్ బస్సులను కేటాయించామన్నారు. జాతర మూడు రోజుల ముందు నుండే స్పెషల్ బస్సులు నడపబడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆత్మకూర్ ,శాయంపేట, దామెర ,రేగొండ ,గీసుగొండ మండలాలకు చెందిన ప్రయాణికులు భక్తులు వినియోగించుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ టు డిపో కండక్టర్ గుండెబోయిన రమేష్, సికింద్రాబాద్ రాణిగంజ్ డిపోకు చెందిన ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

**అధికారం కోల్పోయామని అక్కసుతో బిఆర్ఎస్ నాయకులు**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్**



ఆత్మకూర్ ఫిబ్రవరి 06 (సూర్య న్యూస్): పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకుమండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను మంగళవారం ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో దగ్ధం చేశారు. ఇక నుండి కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన కార్యకర్తల పైన ప్రజాప్రతినిధుల పైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఊరుకునేది లేదు వారికి తగిన బుద్ధి చెప్తామని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు. కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి లు వెల్దే వెంకటేశ్వర్లు. గుండబోయిన శ్యామ్. కార్యదర్శులు మతూర్తి రవి .తాళ్ల కిరణ్. ఉపాధ్యక్షులు బుర రాజేందర్ .చిదిరాల శ్రీనివాసరెడ్డి. కుక్కల రఘు. వడ్డేపల్లి ప్రసాద్. ప్రచార కార్యదర్శి అంజలి రమేష్ .ఒబీసీఎల్ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు .మాజీ సర్పంచీ నగెల్లి సమేల్. సీనియర్ నాయకులు కోల రమేష్ . జిన్నా వెంకన్న .చౌల్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మేందర్ .కటాక్షపుర్ పార్టీ అధ్యక్షులు కాసిం. హౌస్బురుజ్ గ్రామ అధ్యక్షులు రాజు. ఎండి షరీఫ్ .గూడెప్పడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు రఘుపతి .వార్డు మెంబర్ కాడబోయిన రవి. గుండెబోయిన బిక్షపతి మత్స్యశాక చైర్మన్ భయ్యా తిరుపతి పొనుగోటి సత్యనారాయణ . రేవూరిగిరిధర్ రెడ్డి .నాగరాజు. దాసరపు సారన్న .ఎల్ రాజు తిరుమలగిరి గ్రామపార్టీ అధ్యక్షుడు మోరే నగేష్. బయ్యా నరేష్. బారుపట్ల రాజు జన్నారపు బిక్షపతి .తనుగుల డేవిడ్ రాజ్. కాడబోయిన మొగిలి తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎంల మొదటి దశ తనిఖీ (ఎఫ్ఎల్సీ) ప్రక్రియను పరిశీలంచిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ ఎను మాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని కొనసాగుతున్న ఈవీఎం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీ (ఎఫ్ఎల్సీ) ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్వరలో జరిగే లోకసభ ఎన్నికల దృష్ట్యా ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ ఈనెల 5 నుండి 14వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతున్నదని, ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజక





వర్గాలకు సంబంధించిన ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ లో 1906 బ్యాలెట్ యూనిట్లు, 1262 కంట్రోల్ యూనిట్లు, 1219 వివి ప్యాట్ల ను అధికారులు సాంకేతిక నిపుణులు తనిఖీ నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఎఫ్ఎల్సి నిర్వహిస్తున్న 9 మంది ఈసిఐ ఎల్ ఇంజినీర్లు, అధికారులు, సాంకేతిక నిపుణులతో ఇప్పటివరకు చేపట్టిన ప్రక్రియను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వాసు చంద్ర, తహశీల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, నాయబ్ తహశీల్దార్లు , ఎన్నికల విభాగం సిబ్బందితోపాటు ఈసీఐఎల్ ఇంజనీర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు గుడి మెలిగే పండుగ

తాడ్వాయి ఫిబ్రవరి 6 మెజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మల మహా జాతర ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే మహా జాతరను పునస్కరించుకొని ముందుగా మేడారంలోని సమ్మక్క గుడిని, కన్నెపల్లి లోని సారలమ్మ గుడిని నేడు బుధవారం గుడి మెలిగే పండుగను పూజారులు అత్యంత వైభవంగా నిర్వహింస్తారు.గుడి మెలిగే పండుగను నమస్కరించుకొని తలంటు స్నానం చేసి ఇండ్లను శుభ్రం చేసుకొని పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పూజలు నిర్వహించి డోలు సన్నాయి వాయి ద్యాలతో అనంతరం అడవి ప్రాంతానికి వెళ్లి కొత్త గడ్డిని సేకరించి గుడిపై కప్పి రంగురంగులతో ముగ్గులు వేసి అలంకరిస్తారు. అనంత రం వన దేవతల జాతర ఆరంభం అవుతుంది. మళ్లీ వచ్చే బుధవారం మండ మెలిగే పండుగ నిర్వహిస్తారు. ఈనెల 21 నుంచి మహా జాతర ఆరంభం కానుంది.

## ఘనంగా నియాజ్ షరీఫ్ కార్యక్రమం



కేసముద్రం,ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ (సూర్య): 47వ, ఖాజా గరీబ్ నవాజ్ చిష్తి అజ్మీర్ (రాజస్తాన్) వారి నియాజ్ షరీఫ్ కార్యక్రమంవారం రాత్రి సద్గురు హసన్ చిష్తీ, మాతా సకీన దర్గా (జమలాపురం) లో ఘనంగా జరిగాయి. మొదట గరిబ్ నవాజ్ జండా ను దర్గా నిర్వాహకులు ఎండీ. నసీరుద్దీన్ చిష్తీ ఇంటి నుండి ఊరేగింపు గా జమలాపురం దర్గా కు చేరుకుంది. అనంతరం సూఫీ గురువు మొహమ్మద్ నసీరుద్దీన్ చేత సలాం,ఫాతీహ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన 200 మంది భక్తులకు అన్నదానం చేశారు.అనంతరం ఆరిఫ్ (ఖవ్వాల్) వరంగల్ వారిచే ప్రారంభించిన ఖవ్వాలి కార్యక్రమం మంగళవారం ఉదయం వరకు కొనసాగింది.ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,గోపా డివిజన్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, సీనియర్ నాయకులు దామరకొండ ప్రవీణ్ పాల్గొని దర్గా లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూఫీ గురువులు మతీన్ చిష్తి, నిజాం చిస్తీ, కుతుబుద్దిన్ ఛిష్టి, మెహబూబ్ చిష్థీ తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నాణ్యమైన అధిక దిగుబడులను ఇచ్చే సన్న రకాల విత్తనాలను ఉత్పత్తి చేయాలి

### భవిష్యత్తు విత్తన ఉత్పత్తిదారులదే

### తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ

### మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కేశవులు

గోవిందరావుపేట, ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్ సూర్య): నాణ్యమైన అధిక దిగుబడులను ఇచ్చే సన్న రకాల విత్తనాలను రైతులు ఉత్పత్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కేశవులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో స్థానిక విత్తన ఉత్పత్తి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కేశవులు హాజరై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతాంగానికి ఆధునిక పద్ధతిలో మేలైన అధిక దిగుబడును ఇచ్చే విత్తనాలను అందించాలని సంస్థ కృత నిశ్చయంతో ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజలకు వినియోగంలో ఉన్న సన్న రకాలను మేలైన వాటిని రైతులు ఉత్పత్తి చేసి విత్తన ఉత్పత్తి రైతులు సంస్థ ద్వారా అందించాలని అన్నారు. మేలైన సన్న రకం వరి వంగడాల ఉత్పత్తి ఆధునిక పద్ధతులను డాక్టర్ కేశవులు రైతులకు వివరించి ఉదాహరించారు. మండలంలోని విత్తన ఉత్పత్తి రైతులు ఎంతో అనుభవ ప్రావీణ్యం కలవారని



ఆధునిక అనుభవాన్ని జోడించి మరింత మేలైన వంగడాలను రైతులకు అందుబాటులో ఉంచాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. అందుకు అనుగుణంగా విత్తనోత్పత్తి రైతులు ఐక్యంగా కలిసి రావాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వితనోత్పత్తి సంస్థ మండల కేంద్రంలోని ఆవరణలో మొక్కలను నాటారు అంతేకాక విత్తనోత్పత్తి రైతులతో కూడా డాక్టర్ కేశవులు మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ మేనేజర్ సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ ఎం ఆదినారాయణ రెడ్డి, వరంగల్ రీజియన్ మేనేజర్ రఘు, ఫీల్ ఆఫీసర్ బిక్షపతి, కార్యాలయ సిబ్బంది శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తాం

### పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్

### బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం



పరకాల, ఫిబ్రవరి 06, సూర్య న్యూస్: బానిస కుక్క బాల్క సుమన్ అని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని విమర్శించే అర్హత లేదని పేర్కొంటూ మంగళవారం పరకాల పట్టణంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాల్క సుమన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ కేసీఆర్ , కేటీఆర్ వాళ్ల కు చెంచాగా పని చేస్తున్న బాల్క సుమన్ తక్షణమే సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన బీఆర్ ఎస్ పార్టీని ప్రజలు తన్నీ తరిమేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు చందుపట్ల రాజిరెడ్డి, సూర సతీష్, పోరండ్ల వేణు, మంద నాగరాజు, చిన్నాల గోనాథ్, కొలుగూరి రాజేశ్వర్ రావు, పూజారి సాంబయ్య, బుర్ర రాజమౌళి, అలేటి రాజు, ఎండి షఫీ, దిలీప్, గూడెల్లి సదన్ కుమార్, మేరుగు శ్రీనివాస్, బొచ్చు భాస్కర్, మచ్చ సుమన్, గొట్టే రమేష్, బొచ్చు అనంత్ , గోపి, సురేష్ , రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పలిమెల ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరిస్తాం

## ఆయకట్టు రైతులకు నీరందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశం

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



మహాదేవపూర్, /పలిమేల ఫిబ్రవరి 6మేజర్ న్యూస్ సూర్య : పలిమేల ఎత్తిపోతల ప్రాజెక్టు ను పునరుద్ధరిస్తామని రాష్ట్ర ఐటి పరిశ్రమ ల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.పలిమేల ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంత భూములు సస్యాశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందనిమంత్రి శ్రీధర్ బాబు అన్నారు,ఎత్తిపోతల ప్రాజెక్టు ఐడిసి ద్వారా పలిమెల ఆయకట్టుకు సాగునీరు అందించేవిదంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆయన ఆదేశించారు,మంగళవారం నాడు మంత్రి శ్రీధర్ బాబు పలిమెల మండలంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో పాటు ప్రజా ప్రతినిదులతో కలిసి పర్యటించారు, సోమవారం రాత్రి పలిమెల మండల కేంద్రంలో పల్లెనిద్రలో అక్కడే బస చేశారు. అనంతరం మంగళవారం ఉదయం వివిధ గ్రామాల ప్రజల నుంచి వారి సమస్యల పై దరఖాస్తులను స్వీకరించారు. పలిమెల ఎత్తిపోతల పథకం పై మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలో 6 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 900 ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా ఐడిసి ద్వారా పలిమెల ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ట్రయల్ రన్ పూర్తి చేశామని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు పలిమేల ఎత్తిపోతల పథకం పై నిర్లక్ష్యం వహించాయని అన్నారు.ఎత్తిపోతల పథకం పూర్తి కాకపోవడం వల్ల రైతులకు ఆశించిన ఫలితం లభించలేదని మంత్రి తెలిపారు.కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పలిమెల రైతులకు సాగునీరు అందించే దిశగా ఐడిసి ద్వారా పలిమెల ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని, దీనికి అవసరమైన ప్రతిపాదనలను తయారు చేయాలని మంత్రి ఇంజనీర్లను ఆదేశించారు. అంబట్టిపల్లి ప్రాంత వరకు



సాగునీరు అందించే విధంగా మరో నీటి సోర్స్ కోసం ప్రయత్నించాలని అధికారులను ఆదేశించారు. చిన్న సన్న కారు రైతులకు ప్రయోజనం కలిగించే విధంగా ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించి, ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు .ప్రాధాన్యత క్రమంలో ఆ పనులకు నిధులు మంజూరు చేసి త్వరితగతిన రైతులకు ఫలాలు అందే విధంగా కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, నేటిపారుదల శాఖ ఈఈ తిరుపతి రావు ,ఎంపీపీ బుచ్చక్క ఎంపీటీసీ కళ్యాణి,. సర్పంచులు ప్రజాప్రతినిధులు, నాయకులు మాజీ ఎంపీపి గుండెబోయిన చిన్నన్న సర్పంచ్ గుండెబోయిన వెంకటస్వామి, రామ్మోహన్, రాజేందర్ రాజన్న. మల్లన్న.ప్రజలు పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రాముడు అందరి వాడు

## ప్రజల అభీష్టం మేరకే బాలక్ రామ్ ప్రతిష్టాపన

## పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి

పరకాల, ఫిబ్రవరి 06, రాముడు అందరి వాడు అని ప్రజల అభిష్టం మేరకే బాలక్రామ్ ప్రతిష్టాపన అని పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి అన్నారు. మంగళవారం పరకాల నుండి అయోధ్య బాల రాముని దర్శనానికి వెళ్లుతున్న బిజేపి నాయకులకు, రామ భక్తులకు ఆయన కండువలు అందచేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి మాట్లాడుతూ అయోధ్య రామాలయం దేశ ప్రజలందరికి చెందుతుందన్నారు. రాముడంటే సత్యానికి , ధర్మానికి , విశ్వాసానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో కాచం గురుప్రసాద్, మార్త బిక్షపతి, గాజుల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు అఖిలపక్షం సంపూర్ణ మద్దతు



గార్ల ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం నాడు జరిగిన అఖిలపక్షం సమావేశంలో వైస్ ఎంపీపీ కట్టబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16 న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక గ్రామీణ భారత్ బంద్ కు అఖిలపక్షం సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు.ఈ సమ్మెలో పార్టీలకు అతీతంగా రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు కార్మికులు కర్షకులు కూలీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంపిటిసి శీలంశెట్టి రమేష్ అఖిలపక్షం నాయకులు కందునూరి శ్రీనివాస్ వెంకన్న కృష్ణ కవిత హరి సత్యం ఇమ్మిడి గోవింద్ తదితరులు పాల్గొన్నారు .

# సూర్య కథనానికి స్పందించిన అధికారులు, గ్రామస్తులు

# కబ్జాకు గురైన భూమిని పాఠశాలదే అని తీర్మానించిన గ్రామస్తులు అధికారులు

బయ్యారం ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలో గల మిరియాల పెంట గ్రామపంచాయతీ లోని పత్యా తండ ప్రాథమిక పాఠ శాలలో రేణ్యా నాయక్ అనే గ్రామ స్తుడు 3 గుంటల పాఠశాల భూమిని కబ్జా చేశాడని సూర్య పత్రికలో కథనం వెలువరించిన వెంటనే స్థానికంగా ఉన్న అధికారులు ,గ్రామస్తులు హుటాహుటిన పాఠశాలకు చేరుకొని పూర్తి వివరాలు సేకరించారు. అనంతరం ప్రధానోపా ధ్యాయుడు బాలు నాయక్ అధ్యక్షన ఎస్ఎంసి సమావేశం నిర్వహించి, కబ్జాకు గురైన 3గుంటల పాఠశాల భూమి పై సుదీర్ఘ చర్చ నిర్వహించిన అనంతరం పాఠశాల భూమిని పాఠశాలకె కేటాయించాలని ఏకగ్రీవంగా


పాఠశాల లేక పశువుల కొట్టమా

తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన రేణ్యా నాయాక్ ను భవిష్యత్తులో ఇలాంటి ఈ సంఘటనలు పునర్వృతంగా కాకుండా చూడాలని సదరు తండా వాసికి కౌన్సిలింగ్ ఇచ్చారు.. తదనంతరం ప్రముఖ సూర్య పత్రిక పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ సమస్యలను వెలికితీయడంలో





సూర్య పత్రిక ముందు వరుసలో ఉంటుందని భవిష్యత్తులో కూడా మరిన్ని కథనాలతో ముందుకు సాగాలని ప్రముఖ పత్రిక సూర్య పత్రిక పై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ కార్యదర్శి,పత్య తండా గ్రామస్తులు అధికారులు గ్రామ తదితరులు పాల్గొన్నారు.